బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలకు తాగునీరు అందించి సంఘీభావం తెలుపుతున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ తదితరులు

మిలాద్-ఉన్-నబి.. ముస్లింల బైక్ ర్యాలీలు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 1: మిలాద్-ఉన్ నబి సందర్భంగా శంషాబాద్ పట్టణంలో ముస్లింలు బైక్ ర్యాలీ నిర్వహించారు. హిందూ.. ముస్లింలు కలిసికట్టుగా ఉండాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలకు సంఘీభావంగా తాగునీరు అందించిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మామహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్, కౌన్సిలర్లు ఆయిల్‌కుమార్, అజయ్, శ్రీకాంత్ యాదవ్, జాంగీర్‌ఖాన్, బీఆర్ఎస్ నాయకులు తాజ్‌బాబా, అంజాద్ బాయి., సంతోష్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో మిలాద్ ఉన్ నబి కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సులేమాన్‌నగర్, శాస్త్రిపురం, మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్ తదితర ప్రాంతాల్లో మిలాద్ ఉన్ నబి సందర్భంగా ర్యాలీలు చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ ముజమిల్ అహ్మద్ డైరీఫాం చౌరస్తాలో వేదికను ఏర్పాటు పలు ర్యాలీలకు స్వాగతం పలికారు.

– బండ్లగూడ, అక్టోబర్ 1

అనుమానాస్పద స్థితిలో వైన్స్ వద్ద వ్యక్తి మృతి

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 1: అనుమానాస్పద స్థితిలో వైన్స్ వద్ద ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సుమన్ తెలిపిన వివరాల ప్రకారం.. మధురానగర్ కాలనీకి చెందిన కాకర్ల విశ్వేశ్వరరావు అలియాస్ శ్రీను(43) శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఉద్యోగి. ఆదివారం శంషాబాద్‌లోని వైన్స్ వద్ద మద్యం కొనుగోలు చేస్తుండగా ఒక్కసారిగా కింద పడిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి వచ్చి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి..

చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ మున్సిపాలిటీలోని హుడాకాలనీకి చెందిన కుమ్మరి జయమ్మ(46) కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ.. సెప్టెంబర్ 28న ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా.. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చిన్నగోల్కొండ ఉన్నత పాఠశాలకు చెందిన 1997-98 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు 25 ఏండ్ల తర్వాత ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరి గురించి ఒకరు అడిగి యోగక్షేమాలు తెలుసుకున్నారు. *– శంషాబాద్ రూరల్, అక్టోబర్ 1*

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

- **వాడవాడలా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు**
- **ఉత్సాహంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు, కాలనీ, యువజన సంఘాల ప్రతినిధులు**

రాజేంద్రనగర్‌లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, తదితరులు

మణికొండ, అక్టోబర్ 1: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ దారుగుపల్లి రేఖాయాదగిరి తెలిపారు. స్వచ్ఛతా హి సేవలో భాగంగా ఆదివారం ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమాన్ని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఊరూ, వాడల్లో కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని గౌలిదొడ్డి వివేకానందనగర్‌కాలనీలో చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, నార్సింగి గ్రామంలో వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్, కౌన్సిలర్లు అరుణజ్యోతి, ఉషారాణి, ప్రవళిక కిరణ్, నరేశ్, మంచిరేవుల గ్రామంలో కౌన్సిలర్లు నాగప్రపూర్ణశ్రీనివాస్, పద్మావీరారెడ్డి, కోకాపేటలో మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు విజయబాబు, శివారెడ్డి, ఆదిత్యారెడ్డి, దుర్గేశ్‌యాదవ్, ఖానాపురంలో కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు నర్సింహ, వార్డు అధికారులు, గండిపేటలో కౌన్సిలర్ గోపాలసునీత, విజితప్రశాంత్‌యాదవ్, వట్టినాగులపల్లిలో కౌన్సిలర్ యాదమ్మ స్థానిక నాయకులతో కలిసి వీధులు, కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు.

ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు చేయాలి

బండ్లగూడ, అక్టోబర్ 1: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటవుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆదివారం నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు వారి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ.. కాలనీలు, బస్తీల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్, నాయకులు పాల్గొన్నారు.

- బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో మేయర్ మహేందర్‌గౌడ్ పరిసరాలను శుభ్రం చేశారు. హైదర్షాకోట్ గ్రామంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.శరత్‌చంద్ర, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.
- శంషాబాద్ రూరల్, అక్టోబర్ 1: సుల్తాన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ దండుఇస్తారి ఆధ్వర్యంలో వీధులను శుభ్రం చేశారు. మండలంలోని రషీద్‌గూడ గ్రామంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచాల రాణి, ఉప సర్పంచ్ జగన్‌మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు మంచాల రవితో పాటు పలువురు పాల్గొన్నారు.
- వ్యవసాయ యూనివర్సిటీ, అక్టోబర్ 1: ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిసరాలను వ్యవసాయ కళాశాల విద్యార్థులు, అధికారులు ప్రాంతాలను ఊడ్చి శుభ్రం చేశారు. కళాశాల డీన్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుద్వేల్ రైల్వేస్టేషన్ పరిసరాల్లో పిచ్చి మొక్కలను తొలగించారు.
- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ ఆవరణలో డైరెక్టర్ ఆఫ్ జనరల్ జి.నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో ప్రాంతాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పీజీ విద్యార్థులు పాల్గొనారు.
- రాజేంద్రనగర్ కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన కళాశాల ఆవరణలో అసోసియోట్ డీన్ డా,చిన్నానాయక్ ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు.

బండ్లగూడలో.. మేయర్ మహేందర్‌గౌడ్, తదితరులు

హైదర్షాకోట్‌లో.. డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి

నార్సింగిలో.. వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్, కౌన్సిలర్లు, స్థానికులు

గౌలిదొడ్డి వివేకానందకాలనీలో.. మున్సిపల్ చైర్‌పర్సన్ దారుగుపల్లి రేఖాయాదగిరి తదితరులు

వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో..

ఉద్యాన కళాశాల ఆవరణలో అసోసియేట్ డీన్ చిన్నానాయక్..

కోకాపేటలో.. మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, స్థానికులు

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ డైరెక్టర్ ఆఫ్ జనరల్ జి.నరేంద్రకుమార్..

కోకాపేట రాజీవ్‌గృహకల్ప కాలనీలో.. కౌన్సిలర్ శివారెడ్డి, టౌన్‌ప్లానింగ్ అధికారి పావనీరావు తదితరులు

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సాతంరాయిలో.. కౌన్సిలర్లు సునీతాదయనంద్, భద్రునాయక్

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client Sri Pinnamaraju Soma Raju, S/o. Late Sri Pinnamaraju Venkat Krishnam Raju, is intending to purchase Open Plot bearing Plot No.73 of Land admeasuring to an extent of 267 Sq. Yds or 223.26 Sq. Mts, in "IRA AEROCITY" Layout, in Sy.Nos.18/Part 19/Part 20/Part, 21/Part, 22/Part, 23/Part, 24/Part, 30/Part & 31/A, forming part of Pashambanda Village, Shamshabad Mandal, Ranga Reddy District,from its owners 1) Smt. Madhulata Agarwal, 2) Sri Rahul R Agarwal and 3) Sri Mohit Agarwal.

If any person/s, institutions, Banks or any other financial institutions or agencies have got any right/title, interest or objection, claim, dispute for the above intended sale transaction, he/she/they may contact the undersigned with the documentary proof substantiating their objections/claims/details of dispute/s within Five (5) days from the date of this publication, failing which, my client will proceed to complete the sale transaction with the above owner as if there are no third party claims/objections/disputes in respect of the Schedule Property and thereafter no claims/objections/disputes will be entertained.

Sd/- VSK & CO
Advocates & Legal Consultants
5B, 5th Floor, Surya Cyber Space Opp: to Image Hospitals Road, Arunodaya Colony, Madhapur Metro Pillar No. C1762. Hyderabad, Telangana-560081.
Off: + 91 7331144559, + 91 7331144558, Mob: + 91 8880688811, Email:vskandco@gmail.com